# ప్రతిస్పందన

**డా॥ కె. కృష్ణమూర్తి,**
తెలుగు ఉపన్యాసకులు

మా విద్యార్థుల స్పందన ఇది. ఆలోచన లోచనలు నెమ్మనెమ్మదిగా ఈ ప్రపంచాన్ని పరికించిన పరవశంలోని పంక్తుల ధార ఈ స్పందన. అనుభవాలు, జ్ఞాపకాలు, ఆలోచనలు అక్షరాలుగా మారి పదాలుగా పదునెక్కిన తరుణం ఇది. ఒక్కొక్కరిదొక శైలి అందులో ఆర్ద్రత, ఆలోచన, ఆత్మీయత, బరువు, బాధ్యత బంధాలున్నాయి. ఒక సృజనాత్మకతకు స్పందన వేదిక కావాలి. కొత్త ఆలోచనలకు ప్రస్థానం కావాలి. కవితా హృదయం ఆనంద సాగరంలో ఆడుకుంటుంది మరో ప్రపంచం వైపు చూపును మరలిస్తుంది. భౌతిక ప్రపంచంలో దొరకని శాశ్వత సత్యాన్ని తన మస్తిష్కంలో ఏదో ఒక మూల సృష్టించుకొని అక్కడ ఆనందపడడానికే స్పందించే మనసు దారినిస్తుంది. ఆలోచనలకు ఆవేశాన్నీ ఆర్ద్రతనూ అద్దితే అది లయబద్ధమైన మాటౌతుంది ఆ మాటలకు మనసు పులకరిస్తే అది మధురమైన స్పందనౌతుంది. విద్యార్థుల స్పందన చారిత్రక అవసరం. అందుకు నేపథ్యంగా నిలబడడానికి విద్యాలయాలు దోహద పడాలి. మా కళాశాల అడుగు అటువైపు పడుతున్నందుకు ఆనందంగా ఉంది.

మా బి.జె.ఆర్. కళాశాల వార్షిక స్పందన ఒక మంచి ప్రయత్నం. ఇది విద్యార్థుల ఆలోచనలకు అద్దం పడుతుంది. ఇలాంటి సాహిత్య విలువలతో ఆలోచనలతో కూడుకున్న సంచిక రావడానికి ముఖ్య భూమికను పోషించిన ప్రిన్సిపల్ డా॥ కె. పద్మావతి గారికి కృతజ్ఞతలు. స్పందన ద్వారా తమ స్పందనను తెలియజేసిన విద్యార్థి మిత్రులకు శుభాకాంక్షలు. ఇలాంటి స్పందన అవసరాన్ని, ఆవశ్యకతను గుర్తించి ప్రతి సంవత్సరం అద్భుత ఆలోచనలు ఆవిష్కరించే స్పందన రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**నమస్సులు...**

# స్వామి వివేకానందుని జీవితం – సందేశం

– పి. అశోక్ కుమార్
బి.ఎస్.సి., (ఎం.పి.సి.) ప్రథమ సం॥

స్వామి వివేకానంద పశ్చిమ బంగాల్‌లోని కోల్‌కత్తాలో భువనేశ్వరీ దేవి, విశ్వనాథ దత్తా పుణ్య దంపతులకు 1863 జనవరి 12న జన్మించారు. వివేకానందుని పూర్వాశ్రమ నామధేయం నరేంద్రనాథ్ దత్తా, ముద్దుగా నరేన్ అని పిలిచేవారు. చిన్నతనం నుంచే అతనిలో నాయకత్వ లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపించసాగాయి. నరేంద్రుని ఆరవ యేట అక్షరాభ్యాసం జరిగింది. గణితం, సంస్కృతం, భారతదేశ చరిత్రను లోతుగా అధ్యయనం చేశాడు. ఇంగ్లీషు భాషలో అసాధారణ ప్రావీణ్యాన్ని సంపాదించాడు. తర్కశాస్త్రం, తత్వశాస్త్రాలపై పట్టు గడించారు. సంగీతం నరేన్‌కి ఇష్టమైన అభిరుచి.

యువ నరేంద్రుడు విద్యా వ్యాపకంలో ఉంటూనే నిరంతరం తాత్త్వికాన్వేషణలో ఉండేవారు. కోల్‌కత్తాలోని దక్షిణేశ్వరంలో భవతారిణి కాళికాలయంలో పూజారిగా ఉన్న అవతార పురుషులు శ్రీ రామకృష్ణ పరమహంసను నరేన్ కలిశాడు. శ్రీ రామకృష్ణులను నరేన్ "మహాశయా! తమరు భగవంతుడిని దర్శించారా?" అని సూటిగా ప్రశ్నించాడు. వెంటనే శ్రీ రామకృష్ణులు "ఔను! నిన్ను నేను చూస్తున్నట్లుగానే భగవంతుని చూస్తున్నాను. ఇప్పుడు నేను నిన్ను ఎలా చూస్తున్నానో అలాగే మనం భగవంతుని చూడవచ్చును. నీతో ఎలా మాట్లాడుతున్నానో అలాగే మనం భగవంతునితో సంభాషించవచ్చును. నిజమైన పరితాపంతో ఆయన కోసం ప్రార్థిస్తే తప్పక ప్రత్యక్షమై తీరుతాడు". శ్రీ రామకృష్ణుల నుండి వెలువడిన ఈ మాటలు నరేన్‌ను వేధిస్తున్న సందేహాలను పటాపంచలు చేశాయి. శ్రీ రామకృష్ణ పరమహంసను తన గురువుగా స్వీకరించారు. 1889వ సంవత్సరంలో సాంప్రదాయ బద్ధంగా సన్యాసదీక్షను తీసుకున్నారు. నాటి నుండి నరేన్, స్వామి వివేకానందగా పిలువబడసాగారు.

ఆసేతు హిమాచల పర్వతం స్వామి వివేకానంద పర్యటించారు. కోట్ల మంది అన్నార్తుల కనీస అవసరాలను తీర్చడమే ప్రథమ కర్తవ్యమని స్వామీజీ గ్రహించారు. ఇందుకు సుశిక్షితులైన, ధృఢ సంకల్పంగల, అంకితభావం ఉన్న మనుషులుంటే వారి సంఘటిత శక్తితో ఈ కార్యసాధన చేయవచ్చునని స్వామీజీ ఆశించారు.

భారతావని పాదపీఠమైన కన్యాకుమారి వద్ద సముద్రంలో గల రాతి ద్వీపంపై సుదీర్ఘ ధ్యానస్థితిలో తన కర్తవ్యాన్ని నిర్దేశించుకున్నారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో కొలంబస్ భవనంలో 1893 సెప్టెంబర్ 11 నుండి 27 వరకు జరిగిన విశ్వమత మహాసభల్లో సనాతన ధర్మ ప్రతినిధిగా పాల్గొని "న భూతో న భవిష్యతి" అన్న రీతిలో "అమెరికా సోదర సోదరీమణులారా!" అని ఆదరంగా ప్రసంగించి భారతావని వైశిష్ట్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు. స్వామీజీ తన వాక్పటిమతో యావత్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తారు.

వివేకానంద స్వామి స్వదేశానికి తిరిగి రావడంతో నూతన శకం ప్రారంభమైంది. శ్రీ రామకృష్ణ పరమహంస గురుదేవుల ధర్మపత్ని అయిన దివ్యజనని శ్రీ శారదాదేవి ఆశీస్సులను తీసుకొని వివేకానంద స్వామి 1897, మే 1న సామాజిక సేవా కార్యక్రమాలతో తరించడానికి "రామకృష్ణ మిషన్"ను ఆధ్యాత్మిక సాధనా కార్యక్రమాలను అనుష్ఠించడానికి వీలుగా 1898 డిసెంబర్ 9న "రామకృష్ణ మఠం"ను కోల్‌కత్తాలో స్థాపించారు. జాతి, కుల, మత బేధం లేని విశ్వజనీనమైన శ్రీరామకృష్ణుల దేవాలయాన్ని కోల్‌కత్తాలోని బేలూరు ప్రాంతంలో నిర్మించారు. ఆ బేలూరు మఠమే ఇప్పుడు రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ల ప్రధాన కేంద్రంగా భాసిల్లుతోంది. రామకృష్ణ మఠం, మిషన్లు నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి సేవలందిస్తున్నాయి.

స్వామి వివేకానంద సర్వమానవావళిలో స్ఫూర్తిని నింపిన యుగపురుషుడు. ముఖ్యంగా యువతకు "యువకుల్లారా! నా ఆశలన్నీ మీ పైనే, భావి భారత భాగ్యోదయం మీ భుజస్కంధాలపైనే ఉన్నది" అని ఆయన ఎపిలుపునిచ్చారు. ముప్ఫైతొమ్మిదిన్నర సంవత్సరాల వయస్సులోనే స్వామి వివేకానంద 1902 జులై 4న భౌతికంగా ఈ లోకం నుండి నిష్క్రమించారు. కానీ "అశరీరవాణి"గా స్వామీజీ సూర్యచంద్రులు ఉన్నంతవరకు మానవలోకాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు.

# అరుణిమ సిన్హా

- బి.ధనలక్ష్మి
బి.యస్సీ., (ఎం.ఎస్.సి.ఎస్.) ప్రథమ సం॥



జననం: అరుణిమ సిన్హా 1988 సం॥లో అంబేద్కర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్‌లో జన్మించింది.

అరుణిమ సిన్హా ప్రపంచంలోని అత్యున్నత శిఖరం "ఎవరెస్ట్"ను ఒంటికాలితో అధిరోహించిన భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగా కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. దుండగుల దురాగతంలో తన కుడికాలు పోగొట్టుకున్న జాతీయస్థాయి వాలీబాల్ మాజీ క్రీడాకారిణి అరుణిమ సిన్హా చరిత్ర సృష్టించారు.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఇరవై ఐదు సంవత్సరాల సిన్హా ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ చేరుకున్నారు. టాటా గ్రూప్‌నకు చెందిన ఎకో ఎవరెస్ట్ ఎక్స్‌పెడిషన్‌లో సభ్యుడు, నేపాల్ టూరిజం మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని వెల్లడించారు. గత ఏడాదిలో ఉత్తర కాశీలోని టాటా స్టీల్ అడ్వంచెర్ ఫౌండేషన్ (టి.ఎస్.ఏ.ఎఫ్)లో అరుణిమ సిన్హా చేరారు.

**జీవితం:-** ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ జిల్లాలోని ఒక గ్రామంలో అరుణిమ జన్మించింది. ఆమె తండ్రి ఆర్మీ ఉద్యోగి, తల్లి హెల్త్ సూపర్‌వైజర్. ఆమెకు ఓ అన్నయ్య, ఓ చెల్లి ఉన్నారు. చిన్నప్పటి నుంచీ ఆమెకు ఫుట్‌బాల్ ఆడడం చాలా ఇష్టం. తల్లిదండ్రులూ, స్కూల్‌లో పి.టి. సార్ ప్రోత్సహించారు. వాలీబాల్, ఫుట్‌బాల్ ఆట్లలో ప్రతిభావంతురాలిగా పేరు తెచ్చుకుంది. విజయాల మీద విజయాలు, జాతీయ జట్టులో స్థానం లభించింది. ఆటలతో పాటు బాగా చదువుకుంటే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం వస్తుంది అని తెలిసిన వాళ్ళు చెప్పారు. ఆటలు కొనసాగిస్తూనే ఎం.ఎ. చేసింది.

ఎల్.ఎల్.బి. చేస్తున్న రోజుల్లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రకటన పత్రికలో చూసి దరఖాస్తు చేసింది. 2011, ఏప్రిల్ 11న లక్నోలో రైలు ఎక్కింది. ఢిల్లీ చేరుకోవడానికి పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలులో జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తుండగా, బరేలీ సమీపంలో ముగ్గురు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు గొలుసు లాగేందుకు ప్రయత్నించారు. అందుకు ఆమె తిరస్కరించడంతో రైలు నుండి కిందకు తోసారు. పక్కనే ఉన్న ట్రాక్‌పైన పడింది. పైకి లేవలేకపోయింది. ఆ ట్రాక్ పైన రైలు కొద్ది క్షణాలలో ఆమె కుడికాలుపై నుండి దూసుకుపోయింది. గ్రామస్థులు ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆమె మోకాలు కింది భాగాన్ని వైద్యులు తొలగించారు.

ఈ ప్రమాదాన్ని పోలీసుశాఖ ఒక ఆత్మహత్యగా అనుమానించింది. కానీ అరుణిమ ఆ వాదనలను ఖండించింది.

**ఎవరెస్ట్ అధిరోహణ:-**

టాటా స్టీల్ అడ్వెంచర్ ఫౌండేషన్‌లో సభ్యురాలిగా చేరి శిక్షణ తీసుకుంది. గత ఏడాది ఉత్తర కాశీలో జరిగిన శిబిరంలో ఎవరెస్ట్ అధిరోహించిన తొలి మహిళ "బంచేంద్రిపాల్" వద్ద అరుణిమ మెళకువలు తెలుసుకుంది. మే 21, 2013న ఆమె ఎవరెస్ట్ శిఖరాన్ని 10:55కి చేరుకుంది.

# అయిఫెల్ టవర్ ఎత్తు ఎంత

- ఎన్. స్వప్న
బి.యస్సీ., (ఎం.పి.సి.) ప్రథమ సం॥

అయిఫెల్ టవర్ ఎంత ఎత్తుంటుందని మిమ్మల్ని అడిగితే మూడువేల మీటర్లు అని చెప్పడానికి ముందు, ఏ కాలంలో? చలికాలంలోనా, వేసవిలోనా? అని అడుగుతారేమో! నిజమే మరి, ఇంత ఎత్తుండే ఉక్కు కట్టడాలు అన్ని వాతావరణాల్లో ఒకే ఎత్తు ఉండవు గదా! 300 మీ.ల పొడుగుండే ఉక్కు కడ్డీని $1^0$ సెం. వేడి ఎక్కువ చేస్తే 3 మి.మీ. పొడవు పెరుగుతుందని మనకు తెలుసు అయిఫెల్ టవర్ కూడా వాతావరణంలోని వేడిమి ఒక డిగ్రీ పెరిగినప్పుడల్లా అంత పొడవు పెరుగుతుందనే అర్థం. ఎండకాసే వెచ్చని రోజుల్లో ఈ టవర్ బహుశా $40^0$ సెం. వరకు వేడెక్కుతుంది. వర్షం రోజుల్లో అది $10^0$ సెం., చలికాలంలో సున్నాకు $10^0$ తక్కువగా చేరుతుంది. పారిస్ నగరంలో $-10^0$ కన్నా ఎక్కువ చలి సాధారణంగా ఉండదు అంటే వేడిమిలో $40^0$ వరకు వ్యత్యాసం వస్తుందన్నమాట. అంటే అయిఫెల్ టవర్ ఎత్తు 3×40=120 మి.మీ. =12 సెం.మీ. ఎక్కువ తక్కువగా ఉంటుందన్నమాట.

పరిశీలన ద్వారా అయిఫెల్ టవర్ వాతావరణంలో వేడిమికి, గాలి కన్నా ఎక్కువగా స్పందిస్తుందని తెలిసింది. అది గాలి కన్నా వేగంగా వేడెక్కుతుంది, చల్లబడతుంది. మేఘాలు కప్పిన రోజున హఠాత్తుగా ఎండ వస్తే అదే ముందు వేడెక్కుతుంది. అయిఫెల్ టవర్ ఎత్తులో కలిగే హెచ్చుతగ్గులను గమనించడానికి వేడిమి ప్రభావానికి లొంగని ఒక ప్రత్యేక నికెల్ స్టీల్ తీగను వాడారు. ఈ విచిత్ర మిశ్రలోహాన్ని "ఇన్వార్" అంటారు. (అంటే మార్పులేనిది అని అర్థం) ఈ రకంగా, అయిఫెల్ టవర్, చలిరోజుల్లో కన్నా ఎండ రోజుల్లో 12 సెం.మీ.లు ఎత్తు ఎక్కువగా ఉంటుందని తేలిందన్నమాట.

# అమ్మకోసం ఏదో ఒకటి చెయ్

- బి. నిఖిత
బి.ఎస్సీ, బి.జడ్.సి. ప్రథమ సం॥

నే చెప్తున్నా... అమ్మ కోసం ఏదో ఒకటి చెయ్
అక్షరాలు మేడలూ... పగడాల దీవులూ తను కోరదు
నక్షత్రాలు, కోటలు.. వజ్రపు తూగుటుయ్యాలలు తనకొద్దు
అందుకే... అమ్మ కోసం ఏదో ఒకటి చెయ్
చిన్నప్పుడు బడికెళ్లేటప్పుడు.. చిటికెన వేలయ్యేది అమ్మ
కాలేజీలో కట్టే ఫీజు కోసం... బంగారు గొలుసయ్యేది అమ్మ
అనంతమైన దుఃఖంలో నేను మునిగిపోతనని తెలిసి కూడా
నా కంట నీరయ్యింది అమ్మ
చెంపలపై ఆరని ఆ తడి జాడల వెనుక
ప్రేమగా మూల్గుతూనే ఉంది అమ్మ
అమ్మ కళ్ళలోనే చూసిన అరుదైన మెరుపులే నాకు ఆస్కార్
ఆనందంతో అమ్మ నా బుగ్గపై పెట్టిన చిరుముద్దే నాకు నోబెల్
అందుకే నేను చెప్తున్నా...
అమ్మ కోసం ఏదో ఒకటి చెయ్..
పోయాకా పదింతలు అవుతుంది...
ఆ తియ్యని భారాన్ని మోయగలవా
అందుకే అమ్మను అశ్రద్ధ చెయొద్దు కరిగిన క్షణంలో తనూ
ఒక కణమై అంతర్థానమయ్యే లోపు
అమ్మకోసం ఏదో ఒకటి చెయ్...
అమ్మ కళ్ళలో మెరుపులు చూసే అదృష్టం ఎంతమందికుందీ..
అమ్మంటే.. ప్రేమ...వాత్సల్యం... ఎగసే అల అలుపెరగని భాస
అమ్మంటే.. ఉరికే జలపాతం...ఊసులాడే ఉషస్సు...
ఊహలకందని తపస్సు... దిక్కులను కలిపే ఇంద్రధనుస్సు...
అమ్మంటే...నుదుటకు పట్టే చెమటను
అలవోకగా తుడిచే చీర చెంగు
అందుకే.. అమ్మకోసం ఏదో ఒకటి చెయ్
అమ్మ కళ్ళలో మెరుపులు చూడడం కోసం ఏదో ఒకటి చెయ్
ఎప్పుడో ఏదో చేద్దాం అనుకుంటున్నావా.. లేదులేదు
అర్జెంట్‌గా ఏదో ఒకటి చెయ్
ఆమె కళ్ళలో మెరుపులు చూసే అదృష్టాన్ని మిస్సవ్వద్దు...
అందుకే...అర్జెంట్‌గా అమ్మకోసం ఏదో ఒకటి చెయ్

# పారాషూట్ సాయంతో దూకడం

– జె. పరమేశ్
బి.యస్సీ., (ఎం.పి.సి) ప్రథమ సం॥

విమానం నుండి పారాషూట్ సాయంతో దూకేవారి సాహసం గొప్పది. వారు కనీసం 10 కి.మీ.ల ఎత్తు నుండి దూకుతారు. రాయిలాగ కొంతదూరం కిందకి పడ్డాకనే పారాషూట్ విప్పుతారు. ఈ మధ్యకాలంలో వారు శూన్యంలో లాగ పడుతుంటారని కొందరు అనుకుంటారు. ఇదే ఒకవేళ నిజమైతే, ఈ ముందు దూకిన కాలం చాలా తక్కువవుతుంది. భూమికి చేరినప్పటి వేగమే ఎక్కువగా ఉంటుంది.

అయితే, వాతావరణ అవరోధం వల్ల వీరు పడే వేగం అంతగా పెరగదు. పారాషూట్ లేకుండా దూకుతున్న తొలి పది సెకండ్లలో మాత్రమే వీరు పడే వేగం పెరుగుతుంది. ఈలోగా వాతావరణ అవరోధం పెరుగుతుంది. ఈ రెండు ఒక స్థాయికి చేరేసరికి త్వరణం పూర్తిగా తగ్గిపోయి, వారు క్రమంగా ఒకేవేగంతో కిందకు జరుగుతుంటారు.

పారాషూట్ లేకుండా పడే పరిస్థితిని గురించి మెకానిక్స్ దృష్ట్యా ఒక వివరణ! దూకుతున్న వ్యక్తి బరువును బట్టి తొలి 12 సెకండ్లు లేదా తక్కువ కాలమే త్వరణం (వేగం పెరుగుదల) ఉంటుంది. ఈ వ్యవధిలో వ్యక్తి 400–500 మీటర్లు కిందకు జారి సెకండుకు 50 మీటర్ల వేగానికి చేరుకుంటారు. ఆ తర్వాత పారాషూట్ విప్పేదాకా అదేవేగంతో పడుతూ ఉంటారు. వర్షపు నీటి చుక్కలు కూడా ఇలాగే పడతాయి. అయితే వీటి వేగం పెరిగే కాలం ఒక సెకండు మాత్రమే అందుకే పారాషూటిస్ట్ దిగినంత వేగంగా నేలకు దిగవు. వాటి పరిమాణాన్ని బట్టి సెకండుకు రెండు నుండి ఏడు మీటర్ల చొప్పున జారుతూ అవి నేలను చేరుకుంటాయి.

## ప్రార్థన

పి.ధనలక్ష్మి
బి.కాం. ప్రథమ సం.

ఓ పరమేశ్వరా !
బుద్ధుని మనస్సు
శంకరుని మేథస్సు
మొహమద్ దేహము
ఏసుక్రీస్తు దయాగుణం
వివేకానందుని ధైర్యగుణం
రామతీర్థ దివ్య అనుభవం
మహాత్మాగాంధీ అహింస గుణాలను
నాకు ప్రసాదించు దేవా!

## అమ్మ

మనం కళ్ళు తెరిచినప్పటి నుండి తను కళ్ళు మూసే వరకు కనుపాపను కాపాడే కంటి రెప్పలా మనల్ని కాపాడే అమ్మ.

– వై. చందు
బి.యస్సీ.(ఎం.పి.సి.) ప్రథమ సం॥

## ఓ యువతా మేలుకో!

–కె. ఉపేందర్
బి.యస్సీ.(ఎం.పి.సిఎస్)

ఉదయించే సూర్యుడవని మరచిపోకు
కరిగే కలగా మిగిలిపోకు
ఓ యువతా మేలుకో, నిన్ను నీవు తెలుసుకో
ఈ జగతే నీదని మరచిపోకు
తలిదండ్రుల సేవ దైవ సేవని తెలుసుకో
సినిమా శికార్లంటు తిరుగబోకు
ఇకనైనా మేలుకో, నిన్ను నువ్వు తెలుసుకో

## నాన్నకు ప్రేమతో...

– ఎం. స్వాతి
బి.యస్సీ.(ఎం.ఎస్.సి.ఎస్.) ప్రథమ సం॥

నాన్నగారి భుజంపైకి ఎక్కి
దేవుణ్ణి చూస్తున్నప్పుడు తెలియలేదు!!
దేవుడి భుజం మీదనే
నేనున్నానని... లవ్ యు నాన్న....!!!

# శిక్షలేని దొంగతనం

- శ్రీనివాసులు
బి.ఎ. ప్రథమ సం॥

మాస్కో - లెనిన్‌గ్రాడ్ నగరాల మధ్యన ప్రతి చలికాలంలోనూ వందల మీటర్ల పొడవు టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగలు మాయమవుతుంటాయి. దీన్నెవరూ పట్టించుకోరు. దొంగ ఎవరో అందరికీ తెలుసు. చలే ఆ దొంగ! రెలుపట్టాలు సంగతే తీగల విషయంలో కూడా నిజమవుతుంది. రాగి తీగలు, ఉక్కు పట్టాల కంటే వేడిమికి, ఒకటిన్నర రెట్లు ఎక్కువగా వ్యాకోచం చెందుతాయి. ఈ తీగల్లో మధ్యన ఖాళీ జాగాలుండే ప్రశ్న కూడా లేదు. అందుకే మనం నిస్సందేహంగా "మాస్కో, లెనిన్‌గ్రాడ్‌ల మధ్యన గల టెలిఫోన్ తీగలు వేసవిలో కన్నా చలికాలంలో 500 మీటర్లు తక్కువ పొడుగుంటాయి" అని చెప్పవచ్చు. అంటే ప్రతి చలికాలంలోనూ చలి అర కిలోమీటరు పొడుగు తీను దొంగిలించేసి తప్పించుకుపోతుంది. అయితే ఇందువల్ల సమాచార ప్రసారంలో మాత్రం అంతరాయం కలుగదు. వెచ్చని రోజులు రాగానే దొంగిలించిన సొత్తంతా, బుద్ధిగా తిరిగి వచ్చేస్తుంది.

కానీ తీగలు కాకుండా వంతెనలు ఇలా చలికి కుంచించుకు పోతే మాత్రం నష్టాలు కలుగుతాయి. 1927 డిసెంబర్ పత్రికల్లో ఇలా ఒక వార్త వచ్చింది. "ఇటీవల ఫ్రాన్స్‌లో ఉన్న అతి శీతల పరిస్థితుల మూలంగా పారిస్ నగరం మధ్యలో గల సైన్ నది మీద వంతెన ఒకటి బాగా దెబ్బతిన్నది. చలి వల్ల ఈ వంతెనలోని ఉక్కు ఫ్రేము కుంచించుకుపోయి దానిపైనున్న రోడ్డు దిమ్మెలు చెదిరిపోయాయి. ఈ వంతెనను కొంతకాలం మూసేశారు".

## వెల లేనివి - విలువైనవి

-కె. శిరీష
బి.యస్సీ.(బి.జడ్.సి)

చక్కని పరుపు మంచం కొనవచ్చు
కానీ నిద్రను కొనలేము
అది కావాలంటే మనశ్శాంతి కావాలి
గంట గంటకి గంటలు కొట్టే గడియారం కొనవచ్చు
కానీ కాలాన్ని కొనలేము
అది కావాలంటే కాలాన్ని పొదుపుగా వాడుకోవాలి
అన్ని రకాల మందులు కొనవచ్చు
కానీ ఆరోగ్యాన్ని కొనలేము
ఆరోగ్యమే మహాభాగ్యం
అది కావాలంటే పరిశుభ్రత కావాలి
లక్ష పుస్తకాలు కొనవచ్చు
కానీ జ్ఞానాన్ని కొనలేము
అది కావాలంటే గురువు కావాలి.

## అమ్మా నీవు లేనిదే లేదు నా జన్మ

-బి. శివకృష్ణ
బి.యస్సీ.(బి.జడ్.సి)

దైవరూపం దాల్చిన ఓ అవని
తల్లిలేనిదే చూడలేము ఈ కళని
దైవం అయినా కానరాడే నీవు లేని ఎడల
అవనిలో అమ్మను మించిన దైవం ఏలా!
నవమాసాలు మోసి జన్మనిచ్చావు నాకు
ఏమిచ్చిన జన్మంత రుణపడి ఉండాను నీకు
అమృతం కన్నా తియ్యనైన పలుకు అమ్మ
కల్మషం లేని ప్రేమ అమ్మ
నా గుండె పలికే ప్రతిమాట అమ్మ
అందుకే ఐ లవ్యూ అమ్మ
అమ్మ అన్న పదం మహాద్భుతం
అమ్మకి అంకితం నా జీవితం

## తుపాకీ గుండును పట్టుకోవడం

**-టి. శ్రీశైలం**
బి.యస్సీ., (ఎం.పి.సి) ప్రథమ సం॥

మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో ఒక విచిత్రమయిన సంఘటన జరిగింది. ఒక ఫ్రెంచి పైలట్ రెండు కిలోమీటర్ల ఎత్తున విమానం నడుపుతుండగా అతని ముఖం ముందు ఈగలాంటిదేదో ఎగురుతున్నట్లనిపించింది. అతను దాన్ని చటుక్కున చేత్తో పట్టుకున్నాడు. తీరా చూస్తే ఆశ్చర్యం! అతను పట్టుకున్నది జర్మనీ వారి తుపాకీ గుండు! ఉట్టి చేతులతోనే ఫిరంగి గుండ్లను పట్టుకున్నానని గప్పాలు కొట్టిన బారన్ మున్ష్ హౌజెస్ కథ లాగ లేదూ ఈ సంఘటన. అయితే ఈ యుద్ధం సంఘటనలో గప్పాలకు తావులేదు.

బుల్లెట్ ముందుగా బయలుదేరిన సెకండుకు 800-900 మీటర్ల వేగంతోనే పూర్తికాలం దూసుకుపోలేదు. గాలి ఎదురుతాడికితో, ప్రయాణం చివరి కాలానికి గుండు వేగం కేవలం సెకండుకు 40 మీటర్లకు పడిపోతుంది. ఈ వేగం విమానాలు ఎగిరే వేగానికి సమానం. అంటే బుల్లెట్, విమానం రెండూ ఒకే వేగంతో ముందుకు సాగడాన్ని మనం సులభంగా ఊహించవచ్చు. అలాంటప్పుడు విమానంతో పోలిస్తే బుల్లెట్ ఇంచుమించు దానితో బాటే స్థిరంగా కదలిక లేనట్లే అనిపిస్తుంది. అప్పుడు దాన్ని పైలట్ సులభంగా పట్టుకోగలడు. బుల్లెట్ గాలిలో దూసుకుపోతుంటే రాపిడికి బాగా వేడెక్కుతుంది. పైలెట్ చేతికి తొడుగులుంటే దాన్ని మరింత సులభంగా పట్టుకోగలడు.

## అవినీతి

**యస్. రామ్‌గణేష్**
బి.ఎ. ప్రథమ సం॥

సముద్రంలో నేను ఒక నీటి బిందువు
అగ్నిపర్వతంలో నేను ఒక నిప్పురవ్వను
ఆకాశంలో నేను ఒక చుక్కను
కానీ సమాజంలో నేను ఒక ఆయుధాన్ని
నీవు ఎక్కడ వెళ్ళినా నీ అంతం తప్పదు
నిప్పును అంతం చేసేది నీళ్ళు అయితే
భయాన్ని అంతం చేసేది ధైర్యం అయితే
చెడును అంతం చేసేది మంచి అయితే
అవినీతిని అంతం చేసేది నేను
మొగ్గలు పుష్పించాలి
పూవులు వికసించాలి
యువతరం మేల్కొనాలి
అవినీతి అంతరించాలి
యంత్రాన్ని కనుగొనాలన్నా
ఆయుధాన్ని తయారు చేయాలన్నా
అద్భుతాన్ని సృష్టించాలన్నా
మిత్రమా! చీకట్లో నుంచి వెలుతురులోకి రా!
నా ప్రజల కొరకు
దేశ అవినీతి నిర్మూలన కొరకు
నా ఆలోచనతో ప్రజలను మేల్కొలుపుతూ
నా ధైర్యంతో ప్రజలను ఏకం చేస్తా
నా జ్ఞానంతో అవినీతిని అంతం చేస్తా
ఖబడ్దార్ రాజకీయమా!

### గురువు...

మనల్ని ఈ ప్రపంచంలోకి తీసుకొచ్చింది అమ్మానాన్న,
కానీ ఈ ప్రపంచం గురించి చెప్పేది గురువు...

**- వై. చందు**
బి.యస్సీ.(ఎం.పి.సి.) ప్రథమ సం॥

# తల్లి బిడ్డల అనుబంధం

**-వి. శివకుమార్**
బి.ఎ. ప్రథమ సం॥

అప్పుడే పుట్టిన బిడ్డ ఎందుకు ఏడుస్తుందో మీకు తెలుసా?

తెలియకపోతే తెలుసుకోండి...

ఈ రోజో... నిన్ననో పుట్టిన బిడ్డ బాగా ఏడుస్తూ ఉండడం మనం చూస్తూనే ఉంటాము. ఈ బిడ్డ ఎందుకు ఏడుస్తుందో అని తెలుసుకోవాలని ఉన్నా ఏవో కారణాల వల్ల తెలుసుకోలేక పోయి ఉండవచ్చు.

నిజంగా ఓ బిడ్డ పుట్టగానే ఎందుకు ఏడుస్తుందంటే.....

అమ్మ కడుపులో ఉన్న ఆ 10 నెలలు లయబద్ధంగా వినబడే గుండె చప్పుడును వింటూ తన్మయం చెందుతూ ఉంటుంది. ఆ చప్పుడులో తనను తాను మరచిపోయి ఆ చప్పుడే తనకు రక్షణగా భావిస్తూ ఉంటుంది. బయటి ప్రపంచానికి రాగానే ఆ చప్పుడు దూరమై తనకు ఏదో అవుతోంది అని భయంతో వెక్కి వెక్కి ఏడుస్తుంది ఆ బిడ్డ. ఆ ఏడుపు ఆ తల్లి ఒడిలోకి చేరగానే ఆపేస్తుంది. గమనించండి...

తల్లి తనను దగ్గరకు తీసుకోగానే మళ్ళీ ఆ గుండె చప్పుడు విని తనకు ఏమీ భయం లేదని ఆ బిడ్డకు తెలిసిపోతుంది.

నిజంగా తల్లి మీద ఆ పసికూనకు ఎంత నమ్మకమో కదా!

అమ్మ ప్రేమకు అనురాగానికి సాటిలేదు. చివరికి తన గుండె చప్పుడు కూడా ఆ బిడ్డకే!

**మంచిమాట:**

అందరినీ విమర్శించేవాడు ఎప్పటికీ మనశ్శాంతిగా జీవించలేడు. కానీ అందరినీ సరదాగా పరామర్శించేవాడు నిత్య నూతన ఆనందాలతో జీవిస్తాడు.

# నాన్నే దేవుడు

**– కె. రాఘవేంద్ర**
ఎం.పి.సి, ప్రథమ సం॥

1. నాన్న గారి భుజం పైకి ఎక్కి దేవుణ్ణి చూస్తున్నప్పుడు తెలియలేదు. దేవుడి భుజం మీదనే నేనున్నానని.
2. భూదేవి అంత ఓర్పు, సహనం అమ్మది అయితే ఆకాశం అంత ఔన్నత్యం నాన్నది.
3. అమ్మ ప్రేమ చూడగలం కానీ... నాన్న ప్రేమ కన్నీళ్ళతోనే తెలుసుకోగలం.
4. ఈ లోకంలో మంచివాళ్ళు, చెడ్డవాళ్ళు ఉంటారేమో గాని, ప్రేమలేని అమ్మ, బాధ్యత లేని నాన్న ఉండరు ఎంత వెతికినా...
5. కోట్లు సంపాదించేవాడు, కోటలు కట్టేవాడు కాదు, కన్నవారి పేరుని నిలబెట్టేవాడు నిజమైన కొడుకు.
6. ప్రేమను ఎలా దాచుకోవాలో తెలియని వ్యక్తి అమ్మ... ప్రేమను ఎలా చూపాలో తెలియని వ్యక్తి నాన్న...
7. ప్రేమను ఎలా పంచాలో నేర్పింది అమ్మ ఐతే... బాధ్యతగా ఎలా ఉండాలో నేర్పింది నాన్న అయితే... జీవితంలో నీవు ఏదైనా సాధించగలవు అని ధైర్యం చెప్పింది నా గురువు...
8. ఈ లోకంలో నువ్వు ద్వేషించిన... నిన్ను ప్రేమించే వాళ్ళు ఉన్నారంటే అది కేవలం అమ్మా నాన్నే...

# మన బరువును మనం చూచుకోవడం ఎలా?

– ఎ. సాయికుమార్
బి.యస్సీ., (ఎం.పి.సి.ఎస్.) ప్రథమ సం॥

బరువు తూచే యంత్రం మీద కదలకుండా నిలబడితేనే సరైన తూకం తెలుస్తుంది. ముందుకు వంగిన మరుక్షణం బరువు తగ్గడం మొదలవుతుంది. ఎందుకలా? ముందుకు వంగినపుడు, అందుకోసం పనిచేసే కండరాలు శరీరంలో కింద భాగాన్ని పైకెత్తుతాయి. దానితో యంత్రం మీద పడే ఒత్తిడి తగ్గుతుంది. వంగడం మానేస్తే కండరాలు శరీరంలోని కింద భాగాలను, పైభాగాలను ఒకదాన్ని నుండి మరొదాన్ని వేరుగా తోసివేస్తాయి. ఈ పరిస్థితిలో శరీరం కిందభాగం ఎక్కువ ఒత్తిడి కలగజేయడంతో యంత్రం మరింత బరువును చూపుతుంది.

బరువు తూచే యంత్రం నిజంగా సున్నితమయిందయితే కేవలం ఒక చెయ్యి పైకెత్తినా బరువులో బేధం కనబడుతుంది. కదలిక ముందుగానే శరీరం బరువును కొంచెం పెంచుతుంది. చేతులు పైకెత్తడానికి పనిచేసే కండరాల భుజాన్ని ఆధారంగా చేసుకుంటాయి. కాబట్టి భుజంతో బాటు శరీరాన్ని కూడా కిందకు అదుముతాయి. యంత్రం మీద ఒత్తిడి ఎక్కువవుతుంది. చెయ్యి ఎత్తడం ఆపేస్తే మరోరకం కండరాలు పని మొదలుపెడతాయి. అవి భుజాన్ని పైకెత్తే ప్రయత్నం చేస్తాయి. దీంతో యంత్రం మీద శరీరపు ఒత్తిడి తగ్గుతుంది. చెయ్యి కిందకి దించేటప్పుడు బరువు మరింత తగ్గుతుంది. దింపడం ఆపితే తిరిగి పెరుగుతుంది. అంటే కండరాలను ఉపయోగించి శరీరం బరువును లేదా శరీరం బరువు తూచే యంత్రంపై కలగజేసే ఒత్తిడిని ఎక్కువ తక్కువ చేయవచ్చునన్న మాట!

## మానవ జన్మ – అమ్మ

–సోమ్‌నాథ్
బి.యస్సీ.(బి.జడ్.సి), ప్రథమ సం॥

సకల చరాచరా జీవరాశులలో
అనంతకోటి ఈ విశ్వంలో
ఉన్నతమైనది ఉత్తమమైనది
అనునిత్యమైనది
మహోన్నతమైనది
మహోత్కృష్టమైనది
మానవీయమైనది
చెదిరిపోనిది మరపురానిది
ఈ మానవజన్మ
అలాంటి ఈ మానవజన్మను ప్రసాదించినటువంటి
నా తల్లిదండ్రులకు శిరస్సు వంచి
పాదాభివందనం చేస్తున్నాను.

## అమ్మ లేని లోకం శూన్యం...

–కె. శిరీష
బి.యస్సీ.(బిజడ్‌సి), ప్రథమ సం॥

అమ్మ చిన్నదైన పదము
జీవితంలో అతి తీయనైన పదము
అమ్మ అనురాగము ముద్దుల మూట
అమ్మ పలుకు అర్థాల మాట
అమ్మ ప్రేమ చల్లని వెన్నెల ప్రతిపూట
అమ్మ ఆనందం ఉషాకిరణం
అమ్మ దీవెన చిరస్మరణీయం
అమ్మ మనకు మార్గదర్శకం
అమ్మలేని లోకం శూన్యం
మనిషిని సృష్టించిన బ్రహ్మైనా
తలవంచును అమ్మ ప్రేమకు

## అమ్మంటే అనంతం

– బి. శ్వేత
బి.యస్సీ.(ఎం.పి.సిఎస్), ప్రథమ సం॥

అలలకు అదుపు లేదు
శిలలకు చూపు లేదు
మౌనానికి భాష లేదు
అమ్మ ప్రేమకు అంతులేదు
సృష్టిని సృష్టించేది బ్రహ్మ
బ్రహ్మను సృష్టించేది అమ్మ
సృష్టిలో అన్నింటికంటే
విలువైన పదం అమ్మ
సహజత్వానికి సహనానికి నిర్వచనం అమ్మ
తొమ్మిది నెలలు గర్భంలో మోసి కనిపెంచేది అమ్మ
దేశాన్ని కాపాడే వీర జవానుకు జన్మనిచ్చేది అమ్మ
తను కష్టపడుతూ నేను సుఖపడాలని కోరుకునేది అమ్మ
మాట్లాడే అన్ని పదాల కంటే
రెండు పెదాలు కలిసి పలికే
తియ్యనైన పదం అమ్మ
అందుకే నాకు అమ్మంటే ప్రాణం
ఆ ప్రాణం పోయినా ఎలా తీర్చనమ్మా నీ ఋణం

## జీవితం

– పి. నిరోషా
బి.యస్సీ.(ఎం.పి.సిఎస్), ప్రథమ సం॥

జీవితం ఒక అవకాశం – లాభాన్ని పొందు
జీవితం ఒక అందం – ఆస్వాదించు
జీవితం ఒక కల – నెరవేర్చుకో
జీవితం ఒక సమస్య – ఛేదించు
జీవితం ఒక బాధ్యత – నిర్వహించు
జీవితం ఒక ఆట – తనివితీరా ఆడు
జీవితం ఒక హామీ – నెరవేర్చు
జీవితం ఒక దుఃఖం – అధిగమించు
జీవితం ఒక పాట – హాయిగా పాడు
జీవితం ఒక పోరాటం – ఆమోదించు
జీవితం ఒక విషాదం – ఎదుర్కో
జీవితం ఒక సాహసం – ధైర్యం చేయి
జీవితం ఒక అదృష్టం – అనుభవించు
జీవితం అమూల్యమైనది – నాశనం చేసుకోవద్దు
జీవితం జీవితం కోసమే దాని కోసం పోరాడు

## పద్యం

– జి. స్నేహ
బి.ఎస్.సి., బి.జడ్.సి, ప్రథమ సం॥

స్థిర నిశ్చమము తోడును, విశ్వాసము తోడను విద్యనభ్యసించుచు మానవుడు
ఆ మార్గము నుండి వైదొలగరాదు. మానసిక కల్పనల నుండి ఉత్పన్నమైన
భౌతిక కోరికలనన్నింటిని ఎటువంటి మినహాయింపు లేకుండా త్యజించి, ఆతడు
మనస్సు ద్వారా సర్వేంద్రియాలను అన్ని వైపుల నుండి నియంత్రింపవలెను.

**భావం:** విద్యాభ్యాసకుడు స్థిర నిశ్చయమును కలిగి ఏ మాత్రము మార్గము నుండి వైదొలగక ఓర్పుతో తన విద్యాభ్యాసమును కొనసాగింపవలెను. అంత్యమున విజయము ప్రాప్తించునను విశ్వాసమును కలిగియుండి, గొప్ప పట్టుదలతో ఆ మార్గమును అనుసరింపవలెను. విజయమును సాధించుట యందు ఆలస్యమైనను కావించువానికి విజయము తప్పక లభించును.

# వేగం – చలనం : కాలానికి ఎదురుగా పరుగు

– ఎం. రవీంద్రనాథ్

లెక్చరర్, భౌతిక శాస్త్రం

విమానంలో వ్లాదివోస్తక్ (రష్యా) నుండి ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరి అదేరోజు ఉదయం ఎనిమిది గంటలకే మాస్కో చేరుకోవడం వీలవుతుందా?

ఇది పిచ్చిమాట కాదు. నిజంగా సాధ్యమయ్యేదే. వ్లాదివోస్తక్, మాస్కో నగరాల క్షేత్రా కాలాల్లో 9 గంటల వ్యత్యాసం ఉండడమే ఇందుకు కారణం. ఈ రెండు నగరాల మధ్య దూరాన్ని మన విమానం సరిగ్గా తొమ్మిది గంటల్లో పయనించగలిగితే బయలుదేరిన సమయానికే మాస్కోలో దిగవచ్చు. ఈ రెండు నగరాల మధ్య దూరం 9000 కి.మీ. అంటే మన విమానం గంటకు 1000 కి.మీ. ప్రయాణిస్తే చాలు. ఈ వేగం ప్రస్తుత కాలంలో అసాధ్యమేమీ కాదు.

ఆర్కిటిక్ ప్రాంతంలో సూర్యుడితో సరిగా చెప్పాలంటే భూమితో పోటీ వేసుకోవాలంటే ఇంతకన్నా తక్కువ వేగమే సరిపోతుంది. నోవయ జెమ్ల్యాడు ఎగువన, 77వ అక్షాంశం ప్రాంతంలో సూర్యునికి సాపేక్షంగా భూమి తిరిగే వేగాన్ని సాధించాలంటే, విమానంలో గంటకు 450 కి.మీ. ప్రయాణిస్తే సరిపోతుంది. ఆ ప్రాంతంలో ఆ వేగంతో విమానంలో ప్రయాణిస్తుంటే ప్రయాణం కొనసాగినంత కాలం సూర్యుడు మనకు స్థిరంగా ఒకేచోట కనబడుతుంటాడు. మనం గనుక సరియైన దిశలో ప్రయాణిస్తున్నట్లయితే సూర్యుడు అస్తమించడమనే ప్రశ్నే ఉండదు.

చంద్రుడు భూమి చుట్టూ పయనించే వేగాన్ని అధిగమించడం మరింత సులభం. చంద్రుడు భూమి చుట్టూ ఒక ప్రదక్షిణం చేయడానికి, భూమి తనచుట్టూ తాను ఒకసారి తిరిగే సమయం కన్నా 29 రెట్లు ఎక్కువ కాలం పడుతుంది. అయితే మనమిక్కడ క్రమ వేగాలను కాకుండా, సహజంగా కోణీయ చలనాలను పోల్చి చూస్తున్నామని గమనించవలసి ఉంటుంది. కాబట్టి గంటకు 15 నుండి 18 నాట్స్ పయనించగల స్టీమరేదయినా సరే చంద్రుని వేగాన్ని అధిగమించగలుగుతుంది.

మార్క్ ట్వెయిన్ తను రాసిన “ఇన్నోసెంట్స్ అబ్రాడ్” అనే పుస్తకంలో ఇటువంటి విషయాన్ని గురించి చెబుతాడు. అట్లాంటిక్ సముద్రంలో న్యూయార్క్ నుండి అజోర్స్ ద్వీపాలకు పయనిస్తున్నప్పుడు “ఎండాకాలపు వాతావరణం హాయిగా ఉండేది. రాత్రులు మరింత ఆహ్లాదకరంగా ఉండేది. ప్రతి రాత్రీ నిండు చంద్రుడు ఒకే సమయానికి, అదే చోట ఆకాశంలో దర్శనమివ్వడమనే వింత పరిస్థితిని మేము చూచాము. చంద్రుని ఈ వింత ప్రవర్తనకు గల కారణం మాకు ముందుగా తోచలేదు, అయితే మేము తూర్పు దిశగా చాలా వేగంగా ప్రయాణిస్తున్నామన్న విషయాన్ని గమనించిన తర్వాత మా కాలమానానికి రోజుకు 20 నిమిషాలు అదనంగా కలుస్తున్నాయని అర్థమయింది. అంటే చంద్రుడు ఒకేచోట కనిపించడానికి అవసరమైన వేగంతో కదులుతున్నామని అర్థం.

## జీవిత సత్యం

–బి. శ్రీరామ్

బి.ఎ. మాస్ కమ్యూనికేషన్, ప్రథమ సం॥

జీవితం అనేది ఐస్‌క్రీమ్ లాంటిది
టేస్ట్ చేసినా, వేస్ట్ చేసినా కరిగిపోతుంది
సాధన లేకుండా విజయాన్ని ఆశించడం
ఎడారిలో నీళ్ళు కొరకు వెదికే ప్రయత్నం వంటిది

## మహిళ – శ్రీరామరక్ష

–బి. మౌనిక

బి.యస్సీ. (ఎం.ఎస్.సి.ఎస్) ప్రథమ సం॥

అమ్మాయికి జీవితమే పరీక్ష
బతుకు అమ్మ పెట్టిన బిక్ష
రేపటి అమ్మపై ఎందుకీ వివక్ష?
ఎవరికి వారే చేసుకోవాలి సమీక్ష
ఆనాడే ఈ జగతికి శ్రీరామరక్ష

# నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం – మనం ఎలా ద్రవాలను తాగుతాము?

– సతీష్ కుమార్
అసిస్టెంట్ ప్రొఫెసర్, భౌతిక శాస్త్రం

ఇది కూడా ఒక సమస్యేనా? గ్లాసులో లేక నిండు చెంచా నోటి దగ్గరకు తీసుకువస్తాము. ఇది మనకు బాగా అలవాటయిన, సులువైన సంగతి. నిజమే, కానీ ద్రవాలు ఎందుకు మన నోటిలోకి తోసుకు వస్తాయి? ఎందుకలా జరుగుతుంది? దానికి కారణం ఏమిటి?

మనం తాగేటప్పుడు, మన ఊపిరి తిత్తులు పరిమాణం పెద్దవవును. కాబట్టి నోటిలో గాలి తగ్గిపోతుంది. నోటి బయట ఉండే గాలి ఒత్తిడి అనగా పీడనం (ప్రెజర్) ద్రవాన్ని, ఒత్తిడి లేక పీడనం తక్కువగా ఉండే చోటికి, అంటే మన నోటిలోకి తోస్తుంది. అందుకే అది నోటిలోనికి తోసుకువస్తుంది. పీల్చడంలోనూ ఇదే ప్రక్రియ జరుగుతుంది. నోటిలోని వాతావరణ పీడనం తగ్గినప్పుడు నీటి గ్లాసులో ఉన్న నీటి ఉపరితలం పైన పీడనం, నోటిలోని పీడనం కన్నా అధికమై, ఆ పీడనం గ్లాసులోని నీళ్ళను నోటిలోనికి తోస్తున్నది. ఒకవేళ నీటి గ్లాసును లేదా సీసా మూతిని పూర్తిగా నోటితో కప్పేసి త్రాగడానికి ప్రయత్నిస్తే, నీరు నోటిలోనికి రాదు. నోటిలోని పీడనం, గ్లాసు లేదా సీసాలోని ఖాళీ జాగాలో పీడనం సమానం కావడం వల్ల, నీటి ఉపరితరం మీద అధిక పీడనం పనిచేయకపోవడం వల్ల నీరు నోటిలోనికి తోయబడదు. అందుకని నోటితో పూర్తిగా గ్లాసు లేక సీసా మూతిని కప్పివేస్తే నీరును త్రాగుట కష్టం.

అప్పుడు వేరొక విధంగా గురుత్వాకర్షణను ఉపయోగించి త్రాగవచ్చును. గ్లాసు మూతిని భూమివైపు తిప్పినచో నీరు గురుత్వబలం వల్ల క్రింద పడినప్పుడు త్రాగవచ్చును.

అంటే మనం సామాన్యంగా రోజు నీళ్ళు మన ఊపిరితిత్తులను ఉపయోగించి త్రాగుతాము. ఊపిరి తిత్తులు వ్యాకోచించకపోతే ద్రవాలు మనం త్రాగలేము.

# అమ్మంటే ఇష్టం...

– టి. నిఖిత
బి.కాం. జనరల్, ప్రథమ సం॥

అమ్మ అంటే సృష్టిలో ఒక అపురూపమైన దేవత
అమ్మ అనే పిలుపు సృష్టిలో అద్భుతమైనది
అమ్మ లేని జీవితం వ్యర్థం
అమ్మ ఇచ్చిన ఒక గొప్ప జీవితం మనకు
సృష్టిలో ఎవ్వరు ఇవ్వలేరు
అమ్మ మనల్ని తొమ్మిది నెలలు మోస్తుంది
ఎంత నొప్పి కూడా మన కోసం భరిస్తుంది
అమ్మ పిల్లలు తప్పు చేస్తే తిడుతుంది కానీ
తరువాత తను బాధపడుతుంది
అమ్మ దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం
దేవుడు కూడా అమ్మ కడుపులోనే పుడతాడు
అమ్మ అంటే ఒక మహిళ
మహిళ లేనిదే సృష్టి కూడా నడవదు.

# అహం వీడితే ఆనందం

– ఎస్. సూర్యదేవ
బి.ఎ మాస్ కమ్యూనికేషన్ ప్రథమ సం॥

పుటుక ఇతరులు ఇచ్చారు
పేరు ఇతరులు పెట్టారు
చదువు ఇతరులు చెప్పారు
సంపాదన ఇతరులు ఇచ్చినదే
గౌరవం ఇతరులు ఇచ్చారు
మొదటి స్నానం ఇతరులు చేయించారు
ఆఖరి స్నానం ఇతరులు చేయించారు
అంత్యక్రియలు ఇతరులు చేయించారు
మరణానంతరం నీ వస్తువులూ, ఆస్తీ ఇతరులు తీసుకుంటారు
మరి ఎందుకు నేను, నాది అనే అహంకారం? అహం వీడితే ఆనందం.

# కథ

– జి. తరుణ్,
బి.కాం. (కంప్యూటర్స్)

అనగనగా ఒక ఊరిలో ఒక అమ్మాయి ఉండేది. ఆమె ఒకరోజు ఆ ఊరిలో నాట్యం చేస్తుండగా ఆ ఊరి రాజు చూశాడు. ఆమెను పిలిచి నీ నాట్యం చాలా బాగుంది అని చెప్పాడు. నువ్వు రోజూ మా భవనానికి వచ్చి నాట్యం చేస్తే నేను నీకు రోజుకు ఒక బంగారు నాణెం ఇస్తానని అన్నాడు. ఆ అమ్మాయికి రోజూ రాజుగారి భవనానికి వెళ్ళడానికి ఒక రిక్షాతాతను మాట్లాడారు. రోజు సాయంత్రం 7 గంటలకు వెళ్ళి 10 గంటలకు తిరిగి ఇంటికి తీసుకు రావాలి అని అన్నాడు రాజుగారు. చాలా రోజులు గడిచిన తరువాత రిక్షాతాతకు జ్వరం వచ్చింది. అందువలన రాజు భవనానికి తీసుకు వెళ్ళలేకపోయాడు. అందుకు ఆరోజు ఆమె ఒంటరిగా భవనానికి వెళ్ళింది. మధ్యలో ఒక పెద్ద అడవి ఉండేది. భవనానికి వెళ్ళి నాట్యం చేసి మళ్ళీ తిరిగి వస్తుంటే దారి తప్పింది. ఎటు చూసినా దారి కనబడటం లేదు. అందుకని ఇంకా ఊరు రాలేదని ఆమె భయపడుతుంది. అప్పుడు అర్థమయింది తను దారి తప్పిందని. అప్పుడు ఒక పులి అక్కడికి వచ్చింది. అది చూసి భయపడి ఒక పెద్ద మర్రిచెట్టు మీద ఎక్కి కూర్చుంది. అప్పుడు ఆమెకు నిద్ర వచ్చి చెట్టును గట్టిగా పట్టుకుని పడుకుంది. కాసేపు తరువాత గుర్రాల శబ్దం విని భయపడి ఎవరో అని చూడడానికి ఇంకా పైకి ఎక్కింది. అప్పుడు ఆ గుర్రాలు ఆ మర్రి చెట్టు కింద ఆగాయి. అక్కడ వారికి ఆకలి వేసింది. అన్నం వండుకుని తిన్నారు. ఆ గుర్రం మీద వచ్చిన దొంగలు తెల్లారేసరికి ఎవరయినా చూస్తారేమోనని ఒక గుంటను త్రవ్వి తీసుకువచ్చిన పది బంగారు మూటలను ఆ గుంటలో పెట్టి గుర్తుగా ఉండడానికి ఒక బండరాయిని ఆ మర్రిచెట్టు మొదలులో పెట్టారు. తరువాత అందరూ వెళ్ళిపోయారు. తరువాత ఆ అమ్మాయి చెట్టు దిగి బంగారాన్ని చూసి ఆశ్చర్యపోయింది. ఆమె మళ్ళీ తిరిగి రాజుగారి భవనానికి వెళ్ళింది. రాజుగారు ఇప్పుడు నువ్వు ఎందుకు వచ్చావు అని ఆమెను అడిగాడు. నేను సమావేశంలో ఉన్నాను. మా భవనం నుండి ఎవరో పది బంగారు మూటలు ఎత్తుకెళ్ళారు. అప్పుడు ఆమె బంగారం గురించి చెప్పింది. అప్పుడు నువ్వు అక్కడ ఏమి చేస్తున్నావని అని అడిగాడు రాజు గారు. నేను దారితప్పానని చెప్పింది. రాజుగారు ఆమె మాట వినలేదు. చివరకు అక్కడ బంగారం లేకుంటే నేను నిన్ను ఏం చెయ్యాలి అని అడిగాడు. నా తలకాయ నరకమని చెప్పింది. ఆ తరువాత ఆమె రాజుగారితో పాటు పది మంది భటులు కూడా అడవికి వచ్చి బండరాయిని పక్కకు తీసి తవ్వారు. పది బంగారు మూటలు కనిపించాయి. రాజు ఒక బంగారుమూటను తీసి ఆమె ఇచ్చాడు. తిరిగి దొంగలు వచ్చి అక్కడ తవ్వి చూస్తే రాళ్ళు కనిపించాయి. వాళ్ళు అవాక్కయ్యారు. అక్కడ ఉన్న అన్ని చెట్ల దగ్గర తవ్వి చూశారు. ఎక్కడా కనిపించలేదు. ఆ దొంగలు అందరూ కలిసి మనలను ఎవరో చూశారు. బంగారం మొత్తం తీసుకువెళ్ళారు అని అనుకున్నారు.

దొంగలకు ఒక ఆలోచన వచ్చింది. పక్క ఊరిలో వెళ్ళి చూస్తే మీ ఊరిలో విషయాలు ఏమిటని ఊరిలో అడుగుదామని నిర్ణయించుకొని ఆ అమ్మాయి ఉండే ఊరికి వచ్చి ఒక తాతను అడిగారు. అప్పుడు ఆ తాత ఒక అమ్మాయికి బంగారు మూట దొరికిందని అన్నాడు. అప్పుడు తాతను ఆ అమ్మాయి ఇల్లు చూపిస్తారా! అని అడిగారు. తాత చూపిస్తానని అన్నాడు. ఆ దొంగలు ఆ ఇంటిని గుర్తుంచుకున్నారు. ఆ రాత్రి వచ్చి ఇంటి చుట్టూ తిరిగి దారి ఉందేమోనని చూశారు. దారి ఎక్కడా కనిపించలేదు. గోడలు పగులకొట్టి లోపలికి వెళ్దాం అని చెప్పాడు ఒక దొంగ. అప్పుడు ఆ అమ్మాయికి శబ్దం విని నిద్ర నుంచి మెలకువ వచ్చింది. ఏముందీ అని కిటికీ నుంచి చూస్తుంది. అప్పుడు దొంగలు నన్ను చంపడానికి వచ్చారని అనుకుంది. ఒక దొంగ ఆ అమ్మాయిని కొట్టడానికి వెళ్ళాడు. ఆమె కత్తి పట్టుకుని ముక్కును కోసింది. అమ్మో.... నా ముక్కు అని అతడు పారిపోయాడు. వాడికి కొట్టడం రాదు అని ఇంకో దొంగ దూరాడు. అతనికి కంట్లో కారం వేసింది. అప్పుడు వాళ్ళిదరికి కొట్టడం రాదని ఇంకో దొంగ వెళ్ళాడు. అప్పుడు సగం లోపలి వెళ్ళగానే రుబ్బురోలు పట్టుకొని నడుము మీద కొట్టింది. అప్పుడు ఆ దొంగల నాయకుడు వెళ్ళాడు. దూరంగా ఉండి రుబ్బురోలుతో ఒక దెబ్బ తల మీద కొట్టింది ఆ అమ్మాయి. ఈ దొంగలు ఇంట్లో ఏదో ఉంది అనుకుని అందరూ పారిపోయారు. అప్పుడు ఆ అమ్మాయి సంతోషంగా నిద్రపోయింది. తరువాత రాజు మరియు ఆ అమ్మాయి ఇద్దరూ పెళ్ళి చేసుకొని రాజు, రాణిగా సంతోషంగా జీవించారు. వీరిద్దరు కలిసి ఆ దొంగలకు శిక్ష విధించారు.

## అమ్మకు ప్రేమతో...

– ఐ. శంకర్,
బి.ఎస్సీ (ఎం.పి.సి), ప్రథమ సం॥

అమ్మ నా జీవితానికి వెలుగు నిచ్చింది.
నా చిట్టి పాదాలకు తొలి అడుగులు నేర్పింది
నాకు శ్వాసను ఇచ్చిన ఇలలో దేవత నా అమ్మ
నేను ఎంత వద్దనుకున్నా నా జీవితాంతం తోడు
వచ్చేది నా అమ్మ ప్రేమ ఒక్కటే.
అమ్మ లేకపోతే జననం లేదు
అమ్మ లేకపోతే గమనం లేదు
అమ్మ లేకపోతే సృష్టికి జీవం లేదు
అమ్మ లేకపోతే అసలు సృష్టేలేదు.
దేవుడు ఎక్కడో లేడు నన్ను కన్న
నా అమ్మ రూపంలోనే అనుక్షణం
నన్ను కాపాడుతూ నా వెన్నంటే
అమ్మ రూపంలో ఉంటాడు.
నాకు మరో జన్మంటూ ఉంటే
నీకు అమ్మగా పుట్టాలని ఉంది అమ్మా....

## పేదోడి గుండె మంట

– జి. మహేష్
బి.ఎస్సీ (ఎం.పి.సి), ప్రథమ సం॥

కాగితం ముక్క (నోటు) శాసిస్తోంది మన జీవితాన్ని
జన్మ భారమనిపిస్తోంది – జననం ఎందుకనిపిస్తోంది
ఆకలి పిలుస్తోంది – ఆకలి లేకుంటే బాగుండుననిపిస్తోంది
డబ్బు వెక్కిరిస్తుంది – ఎవడు కనిపెట్టాడబ్బా అనిపిస్తుంది
చెయ్యని నేరం – మోసే పేదరికం
రోజంతా కూలీ – ఇంట్లో ఖాళీ
ఇది కర్మ కాదు – ఇది దోపిడి
గడుస్తున్నాయి రోజులు – మిగిలాయి కన్నీళ్ళు
సూర్యుడి వెలుగు – చీకటి రోజులు
ప్రజా పాలన – ఆకలి చావులు
ప్రపంచీకరణ – జేబుకు చిల్లు
ప్రజా ఓటు – దొంగల రాజ్యం
కాగితం ముక్క – కాంట్రాక్టర్ల జేబుకు
రైతు కూలీ శ్రమ – కంపెనీల లాభం
ఆకలి ఆపలేదు రామానుజన్‌ను, అబ్దుల్ కలామ్‌ను
ఓ విద్యార్థీ మేలుకో ! నీ తలరాతను మార్చుకో!

## భూమాతను నేను...!

– జి. పరమేశ్వర్,
బి.ఎస్సీ, (ఎం.పి.సి)

నేను చాలా అందంగా ఉంటాను. నాయందు సమస్త జీవులు నిలయమై ఉంటాయి. నాతోపాటు కొంతమంది (8) మిత్రులు ఉన్నారు. ఎవరి మార్గాలలో వారు తిరుగుతుంటారు. కానీ ఒకరికి ఒకరం ఎప్పుడూ ఎక్కువగా కలుసుకోము. మాట్లాడతాము కానీ మా మార్గాలు వేరు.

మాలో ఒకరు కాంతిని ప్రసాదిస్తారు. ఆయన నా నుండి 15 వేల కి.మీ. దూరంలో ఉంటాడు. నేను ఒక వైపు వెచ్చదనంతో మరోవైపు చల్లదనంతో ఉంటాను. అలాగే నాలో సగం కంటే ఎక్కువ అయిన జలధిని ఆధారంగా చేసుకొని సమస్త జీవులు వారికి కావాల్సిన ఆహార పదార్థాలు స్వీకరిస్తాయి. (అయితే అసలు నేను ఎవరో మీకు తెలుసా?) ధరిత్రిని (లేదా) భూమి. నాతో సమస్త పంచభూతాలుంటాయి. కానీ పంచభూతాలతో ఏర్పడిన వారిని నన్ను నాపై జీవనం సాగించి... చివరి క్షణం వరకు నాపై ఉండి నాలో లీనం అయిపోతాయి. వారు ఉన్నంత కాలం నన్ను తల్లిగా గుర్తించరు. నేను సమస్త జీవులకు జన్మనిస్తాను. ఓపికతో భరిస్తాను. చివరి క్షణం వరకు వారు చేసే పనులను భరిస్తాను.

## తెలుసుకో...!!

– సేకరణ: బి. వైష్ణవి

బి.ఎస్సీ (ఎం.ఎస్.సి.ఎస్.) ప్రథమ సం॥

వంద కోట్లకు అధిపతివైనా
ఒక నిమిషం ఆయుష్షు కొనలేవని తెలుసుకో...
కోటి కోట్లకు వారసునివైనా
ఊపిరి పోగానే ఊరి బయట పడేస్తారని తెలుసుకో...
లక్షాధికారివైనా, భిక్షాధికారివైనా
స్మశానంలో ఇద్దరూ సమానమేనని తెలుసుకో...
వందమంది డాక్టర్లు నీ వెంటున్నా
నీ పరలోక ప్రయాణం ఆపలేరని తెలుసుకో...
ప్రపంచం అంతటికి అధిపతివైనా
నీ ఆయుష్షుకు అధిపతి కాలేవని తెలుసుకో...
యావత్ ప్రపంచాన్ని జయించగలిగననూ
మృత్యువును జయించలేవని తెలుసుకో...
కాలం విలువైనది, రేపు అను దానికి రూపం లేదు
మంచి పనులు వాయిదా వేయరాదని తెలుసుకో
లక్షలు, కోట్లు ఉన్నాయని మురిసిపోవద్దు
ఆ లక్షలు నీవెంట రావు, మృత్యువు నుండి తప్పించలేవని తెలుసుకో...
నీవు దాచుకున్నది జారిపోతుంది
ఇతరులకు సహకరించినది నీ ఖాతాలో జమతుందని తెలుసుకో...
భోగాలకు ఖర్చు చేసి రోగాలను తెచ్చుకోకు...
మంచి పనులకు ఖర్చు చేసి, పుణ్యాన్ని పెంచుకో
ఆ పుణ్యమే నీ తలరాతను నిర్ణయించునని తెలుసుకో...

---

## జోక్

భార్య : ఏమండీ! పొద్దున అమ్మాయిని చూడడానికి ఒక డాక్టరు పెళ్ళిచూపులు చూసి వెళ్ళాడు కదా. అమ్మాయి నచ్చిందో లేదో అడిగారా?

భర్త : అడిగాను కానీ 24 గంటలు గడిస్తే గానీ ఏ సంగతీ చెప్పలేను అని అంటున్నాడు...!!!

ధారావత్ సునీత

బి.ఎస్సీ, (బి.జడ్.సి) ప్రథమ సం॥

## స్నేహం

–కె. స్రవంతి

బి.కాం. జనరల్, ప్రథమ సం॥

స్నేహం ఒక భావం - భావం ఒక జీవం
జీవం ఒక ప్రాణం - ప్రాణం ఒక రూపం
ఈ రూపానికి ప్రతిరూపమే మన స్నేహం
స్నేహాన్ని పువ్వుతో పోల్చకు వాడిపోతుంది
మంచుతో పోల్చకు కరిగిపోతుంది
ఆకుతో పోల్చకు రాలిపోతుంది
పండుతో పోల్చకు కుళ్ళిపోతుంది
సూర్యోదయంతో పోల్చకు అస్తమిస్తాడు
పేపర్‌తో పోల్చకు నలిగిపోతుంది
సుద్దముక్కతో పోల్చకు అరిగిపోతుంది
అదే నా నవ్వుతో పోల్చు శాశ్వతంగా ఉండిపోతుంది.

## పల్లెతత్వం

–బి. ధనలక్ష్మి

బి.ఎస్సీ (ఎం.పి.సి.ఎస్), ప్రథమ సం॥

అలుకుపూతలు
ఆప్యాయతలు
మట్టిపెడ్డలు
మమకారాలు
తరగని ప్రేమలు
చెదరని మమతలు
ఇల్లు ధ్వంసం ఐనంత అల్కగ
మానవత్వం ధ్వంసం కాదు
ఇది పల్లె తత్వం
మరువదు మానవత్వం...



# విద్యార్థి తెలుసుకో..!

– ఎం. మనోహర్ రెడ్డి,
బి.ఎ. (మాస్ – కమ్యూనికేషన్

ఒక ఇంట్లో ఒక కవ్వం ఉండేది. దానిని ఆ ఇల్లాలు పని పూర్తి చేసుకున్న తరువాత ఒక గిన్నెలో పెట్టి మజ్జిగ చిలుకుతుంది. అలా చిలికిన కొద్దిసేపటికి ఆ కవ్వం మొత్తం జిడ్డుగా మారుతుంది. దానికి ఊపిరి ఆడనట్టు అవుతుంది. కొద్ది సమయం తరువాత ఆ ఇల్లాలు దానిని గిన్నెలో నుంచి తీసి శుభ్రంగా కడుగుతుంది. మళ్లీ రెండవ రోజు అదే పరిస్థితి ఏర్పడుతుంది. ఈసారి దీనిని అన్ని గిన్నెలతో కలిసి కడగడానికి బయట ఉంచుతుంది. అక్కడ ఆ ఇంటి యజమాని గొడ్డలిలో కట్టెలు కొడుతుంటాడు. కాసేపటి తరువాత దానిని తీసుకు వచ్చి కవ్వం పక్కన ఉంచుతాడు. అప్పుడు కవ్వం దాని బాధను గొడ్డలితో చెప్పకుంటుంది. అప్పుడు గొడ్డలి దానితో నువ్వు ఇంట్లో ఉంటూ మజ్జిగ చిలకడానికి అంత కష్టం అనుకుంటే ఏ సమయంలోనైనా రాత్రి అయినా పగలు అయినా ఎండైనా వానైనా పని ఉంటే వెళ్లి ఆ పని చేయాలి నేను. నేను ఎంత కష్టపడుతున్నానో నీకు తెలియదు అని కవ్వంతో అంటుంది. అప్పుడు కవ్వం కళ్లు తెరుచుకుంటాయి. నేను నీడ పట్టున ఉండి మజ్జిగ చిలకడానికే ఇంత కష్టం అనుకుంటే గొడ్డలి నాకంటే ఎక్కువ కష్టపడుతుందని తెలుసుకుని అప్పటి నుంచి అది మజ్జిగ చిలికేటప్పుడు ఆ గిన్నెలో విష్ణుచక్రంలా తిరుగుతుంది.

ఈ కథలో కవ్వంను విద్యార్థులు అనుకోండి. గొడ్డలి వారి తల్లిదండ్రులు అనుకోండి. విద్యార్థులు ఇంట్లో ఉండి చదువుకోవడమే కష్టం అనుకుంటారు. కానీ వారి తల్లిదండ్రులు రాత్రి పగలూ వారి కంటే ఎక్కువ కష్టపడుతున్నారని తెలుసుకున్న విదార్థులు కూడా కవ్వం మారిన విధంగా మారి చదువుకోవాలి.

## నాన్నే నా ప్రాణం

నందిని
బి.యస్సీ.(బిజడ్‌సి) ప్రథమ సం॥

పుట్టగానే ఆనందపడేది నాన్న
తన గుండెలపై నడిపించేది నాన్న
కుటుంబ రథసారథి నాన్న
మంచిమార్గంలో నడిపించేది నాన్న
చెడుపనులు చేస్తే కోప్పడేది నాన్న
చివరగా నా ప్రాణం నాన్న

## అమ్మ ప్రేమను మర్చిపోకు

– శాంత లక్ష్మి
బి.యస్సీ.(బిజడ్‌సి) ప్రథమ సం॥

పర్వతం నిలబడి చెబుతుంది
ఎప్పుడూ తలదించకూడదని
పువ్వు వికసిస్తూ చెబుతుంది
జీవితాన్ని అందంగా మలచుకొమ్మని
అల ఎగసిపడుతూ చెబుతుంది
తీరం చేరేవరకు ఆగకూడదని
క్రొవ్వొత్తి వెలుగుతూ చెబుతుంది
జీవితాన్ని త్యాగం చేయమని
పసిపాప నవ్వుతూ చెబుతుంది
అమ్మ ప్రేమను మరచిపోకూడదని